





# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం
05 ఏప్రిల్ 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## కారుణ్య ఉద్యోగాలకు కఠిన ప్రమాణాలు

- ఆర్థిక ఇబ్బందులు లేకుంటే అర్హత లేదన్న హైకోర్టు
- దీర్ఘకాల జీవనంతో తక్షణ అవసరం లేదన్న స్పష్టం
- 25 ఏళ్ల మహిళ అప్పీల్‌ను తిరస్కరించిన ధర్మాసనం
- మరణించిన తండ్రి ఉద్యోగంపై హక్కు లేదని వ్యాఖ్యలు
- సివిల్ డిక్రీ ఆస్తికే పరిమితం.. ఉద్యోగానికి కాదు
- మొదటి దరఖాస్తు తిరస్కరణ సరైందన్న న్యాయస్థానం



హైదరాబాద్: మరణించిన ప్రభుత్వ ఉద్యోగి కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో లేకపోతే, అలాగే ఆ వ్యక్తి లేకుండానే చాలా కాలంగా జీవనం సాగిస్తే కారుణ్య నియామకానికి అర్హులు కారని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు

(మిగతా 2వ పేజీలో)




## 'హార్మూజ్ తెరవకపోతే నరకమే!'

- ఇరాన్‌కు ట్రంప్ 48 గంటల అల్టిమేటం
- 'ఒప్పందం లేకపోతే భారీ దాడులు' అంటూ హెచ్చరికలు
- టెహ్రాన్‌పై బాంబుల వర్షం.. అణుకేంద్రం లక్ష్యం
- ఇరాన్ ప్రతిదాడులతో గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మరింత ముదురింపు
- ఫైటర్ జెట్లు, హెలికాప్టర్ల నష్టాలతో అమెరికాకు షాక్
- పైలట్‌ల కోసం ఉత్కంఠ భరిత గాలింపు కొనసాగింపు
- ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ ఎద్దేవా.. మాటల యుద్ధం వేడెక్కింపు
- కాల్పుల విరమణ చర్చలకు ఇరాన్ సానుకూల సంకేతాలు



దుబాయ్: హార్మూజ్ జలసంధిని వెంటనే తెరవాలని ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. మరో 48 గంటల్లో బేషరతుగా మార్గాన్ని అందుబాటులోకి తీసుకురాకపోతే కనీవినీ ఎరగని విధ్వంసాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ట్రూత్‌సోషల్‌లో చేసిన పోస్టులో ఏప్రిల్ 6తో గడువు ముగుస్తుందని, అప్పటికల్లా ఒప్పందానికి రాకపోతే భారీ దాడులు తప్పవని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్

(మిగతా 2వ పేజీలో)

# 'బాసర'కు భారీ అభివృద్ధి బాట

- రూ.225 కోట్లతో జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధి
- టీటీడీ తరహా నిబంధనల అమలుకు సీఎం ఆదేశాలు
- ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం.. రాజకీయాలకు నో చెప్పిన ప్రభుత్వం
- సంప్రదాయాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని సూచనలు
- భక్తుల రద్దీ దృష్ట్యా విశాల రహదారుల నిర్మాణం
- ఆలయ సమీపంలో హెల్త్ సెంటర్ ఏర్పాటు నిర్ణయం
- ఈవీ వాహనాలకే అనుమతి.. సోలార్ పార్కింగ్ ప్రణాళిక
- నాణ్యతలో రాజీ పడితే సహించమని సీఎం హెచ్చరిక

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో తిరుమల తిరుపతి దేవస్థానాల తరహాలో కట్టుదిట్టమైన నియమ నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజకీయ కార్యకలాపాలు, జెండాలు, సభలకు ఆలయ ప్రాంగణంలో స్థానం లేకుండా కేవలం ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని స్పష్టం చేశారు. బాసర జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి రూ.225 కోట్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సీఎం వెల్లడించారు. ఈ నేపథ్యంలో తన నివాసంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అధికారులు మాస్టర్‌ప్లాన్‌ను ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకుని

(మిగతా 2వ పేజీలో)



## హైకోర్టు విస్తరణకు శ్రీకారం



- జోన్-2 భవన నిర్మాణానికి నేడు శంకుస్థాపన
- హైదరాబాద్‌కు చేరుకున్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం
- సీఎం రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ
- న్యాయమూర్తుల క్వార్టర్ల నిర్మాణానికి శ్రీకారం

## 'హెల్త్ వీక్'పై ఫోకస్

- ఆరోగ్య అవగాహన పెంపుపై మంత్రి దామోదర ఆదేశాలు
- ఏప్రిల్ 6-11 వరకు వారోత్సవాల నిర్వహణ
- ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంచాలని సూచనలు
- అన్ని విభాగాలు సమన్వయంతో కార్యక్రమాలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు దిశానిర్దేశం



## 'ఆరు గ్యారంటీలపై ఓపెన్ ఛాలెంజ్'

- అమలు నిరూపిస్తే రాజీనామా చేస్తా: బండి సంజయ్
- లేకపోతే సీఎం పదవి విడిచిపెట్టాలంటూ సవాల్
- ప్రభుత్వ హామీలపై భాజపా నేత ఘాటు విమర్శలు
- ఇతర రాష్ట్రాల్లోనూ అదే ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు



# గజ్వేల్‌లో రాజకీయ రగడ

**కేసీఆర్ క్యాంపు కార్యాలయం ముట్టడి చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

- సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో ఏర్పాటు వివాదానికి దారి
- గేట్లు ఎక్కి లోనికి దూసుకెళ్లిన కార్యకర్తలు
- అద్దాలు పగిలిన ఘటన.. ఉద్రిక్తతలు తీవ్రం
- ఫొటో తొలగించిన భారాస నేతలు.. ఘర్షణ వాతావరణం
- దాడి చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన భారాస
- 44 మందిపై కేసులు నమోదు.. విచారణ ప్రారంభం
- పరస్పర ఆరోపణలతో వేడెక్కిన రాజకీయాలు



గజ్వేల్ : గజ్వేల్‌లో ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం రాజకీయ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యాలయాన్ని ముట్టడి చేసి సమావేశ మందిరంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం వివాదానికి దారితీసింది. సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ర్యాలీగా

(మిగతా 2వ పేజీలో)



## కేరళలోనూ తెలంగాణ మోడల్!

- కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే సంక్షేమ పథకాల హామీ
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్న పొంగులేటి
- రాహుల్ గాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం
- కేరళలో మార్పు తప్పదన్న మంత్రి విశ్వాసం
- ప్రజల్లో మార్పు ఆకాంక్ష స్పష్టంగా కనిపించిందన్న వ్యాఖ్యలు
- సీపీఎం ప్రభుత్వంపై ఘాటు విమర్శలు
- నిరుద్యోగం, ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం
- యూడీఎఫ్ ప్రభుత్వమే ఖాయమన్న ధీమా

# ఎల్డీఎఫ్‌కు ఎండ్ కార్డ్?

- కేరళలో మార్పు ఖాయమన్న ప్రధాని మోదీ
- ఎన్డీయే ప్రభుత్వమే వచ్చే దఫా అన్న ధీమా
- శబరిమల అంశంపై ఎల్డీఎఫ్, యూడీఎఫ్‌లపై విమర్శలు
- అధికారంలోకి వస్తే దోషులపై చర్యల హామీ
- అభివృద్ధిలో కేరళ వెనుకబాటుపై ఆవేదన
- దక్షిణాదిలో లోక్‌సభ స్థానాలు తగ్గవన్న స్పష్టం
- మహిళలకు 33% రిజర్వేషన్‌పై కీలక ప్రకటన
- తిరువనంతపురంలో మోదీ రోడ్‌షోకు భారీ స్పందన

తిరువాల్లా: కేరళలో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పథనంథిట్ట జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ ప్రజల్లో మార్పుపై స్పష్టమైన అభిప్రాయం ఏర్పడిందని తెలిపారు. కేరళలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నప్పటికీ రాష్ట్రం ఇతర ప్రాంతాల కంటే వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. శబరి రైలు ప్రాజెక్టు ఆలస్యంపై వామపక్ష ప్రభుత్వాన్ని విమర్శించారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న కేరళ ప్రజల భద్రత తమకు ముఖ్యమని పేర్కొన్నారు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములు

(మిగతా 2వ పేజీలో)



# శాంతినగర్ కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్దగోని రమేష్ గౌడ్ ను సన్మానించిన వారి మిత్రబృందం

### - శాంతినగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి - సంస్థాన్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి - లింగస్వామి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శాంతినగర్ కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన పెద్ద గోని రమేష్ గౌడ్ ని ఎస్ ఎస్ సి 95- 96 బ్యాచ్ స్నేహ యూత్ సభ్యులు ఘనంగా స్నేహితుడిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న చౌటుప్పల్ ప్రాంతం లోని శాంతినగర్ కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల -విజయలక్ష్మి లింగస్వామి, పారిశ్రామికవేత్త, డాక్టర్ జక్కిడి సుదర్శన్ రెడ్డి, వ్యాపారవేత్త కొండూరు భాస్కర్ గుప్తా, బిజినెస్ మాన్ ఎండి హజార్ భాయ్, ప్రముఖ వ్యాపారవేత్త పెద్దగోని వెంకటేష్ గౌడ్, కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు పాక సతీష్ యాదవ్, ప్రముఖ ఆర్టిస్ట్ మందుగుల శ్రీనివాస్, మేకని మల్లేష్ నేత, వడ్ల మధుసూదన్ చారి, ఏలే అశోక్, గోశిక స్వామి తదితరులు మిత్రుని సన్మానం కార్యక్రమంలో పాల్గొన్నారు

## కొండ రమేష్- అంబిక దంపతుల కుమార్తెల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న

### - స్నేహ యూత్ ఎస్ ఎస్ సి 95- 96 బ్యాచ్ మిత్రులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కొండ రమేష్- అంబిక దంపతుల కుమార్తెలు సహస్ర- హేమాశ్రీల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొండ రమేష్ మిత్రులు ఎస్ ఎస్ సి 95- 96 బ్యాచ్ ,స్నేహ యూత్ సభ్యులు సంస్థాన్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి పారిశ్రామికవేత్త డాక్టర్ జక్కిలి సుదర్శన్ రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కొండూరు భాస్కర్ గుప్తా, బిజినెస్ మాన్ ఎండి హజార్ భాయ్, ప్రముఖ వ్యాపారవేత్త పెద్దగోని వెంకటేష్ గౌడ్, చౌటుప్పల్ శాంతినగర్ కాలనీ అధ్యక్షులు పెద్దగోని రమేష్ గౌడ్, కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు పాక సతీష్ యాదవ్, ప్రముఖ పెన్సిల్ ఆర్టిస్ట్ మందు గుల శ్రీనివాస్, మేకని మల్లేష్ నేత, వడ్ల మధుసూదన్ చారి, ఏలే అశోక్ ,గోశిక స్వామి తదితరులు మిత్రుని కుమార్తెల నూతన పట్టు వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు

## మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా, జడల అమరేందర్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

### శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనగాం పాండు- వారి మిత్రులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నాయకులు, మాజీ యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్ జన్మదినం సందర్భంగా వారి మిత్రులు బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ జనగాం పాండు వారి మిత్రులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా జనగాం పాండు మాట్లాడుతూ మంచి హితుడు, స్నేహితుడు జాతి మత పేద ధనిక తారతమ్యం లేకుండా సమయ స్ఫూర్తితో స్నేహం చేసే వ్యక్తి అని అన్నారు. ప్రజాసేవలో ముందుకు సాగుతూ మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## అక్షర అమృత చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి నవీన్

### - బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా స్నేహితులు ఏర్పాటుచేసిన చలివేంద్రం



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో చౌడి గల్లి ఆధ్వర్యంలో కీ.శే బద్దం వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థకంగా అక్షర అమృత చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ కార్యదర్శి నవీన్ విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎండ తీవ్రతకు వృద్ధులు ప్రజలు దాహానికి ఇబ్బంది పడకుండా ఇలా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఈ చలివేంద్రంలో దాహార్తిని తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అక్షర ఆమృత చలివేంద్రం చౌడి గల్లీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణను దక్షిణ ఆసియా టెక్స్టైల్ రాజధానిగా తీర్చిదిద్దుతాం..

(మొదటి పేజీ తరువాయి)

జోడించి డిజైన్, కుట్టు పని తదితరాల్లో శిక్షణ అందిస్తామని పేర్కొన్నారు. ప్రపంచానికి ఔషధాలు, వ్యాక్సి న్లు అందిస్తున్న తెలంగాణలో తయారయ్యే దుస్తులను ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ధరించేలా వస్త్ర పరిశ్రమను తీర్చిదిద్దడం లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసీసీ)లో శుక్రవారం 'ఏషియన్ టెక్స్టైల్స్ కాన్ఫరెన్స్ 2026'(ఎటెక్స్‌కాన్)ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 'శతాబ్దాలుగా కళలు, సంస్కృతి, సాంప్రదాయాల కలబోతగా తెలంగాణ వస్త్ర పరిశ్రమ నిలుస్తోంది. మన జీవన విధానంలో వస్త్ర పరిశ్రమ అంతర్భాగంగా ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచం నలుమూలల నుంచి హైదరాబాద్‌కు వచ్చే వ్యాపారులు ముత్యాలు, వస్త్రాలు కొనుగోలు చేసేవారు. పోచంపల్లి ఇక్కత్ మొదలుగద్వాల చీరలు, వరంగల్ దర్రీలు, నారాయణపేట చేనేత వరకు అనేక రకాలైన వస్త్రోత్పత్తుల్లో తెలంగాణకు ఎంతో పేరు ఉంది'అని సీఎం పేర్కొన్నారు.



### పత్తి ఉత్పత్తి నాణ్యతలో అగ్రగామి

'భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పత్తి ఉత్పత్తి, నాణ్యతలోనూ తెలంగాణ అగ్రగామిగా ఉంది. వరంగల్ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో ప్రపంచస్థాయిలో పేరొందిన సంస్థలు దుస్తుల తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి. నైపుణ్యం, సంకల్పం, అత్యుత్తమ మానవ వనరులు, ప్రపంచానికి సరితూగే విధానాలతోపాటు వస్త్ర పరిశ్రమపై తెలంగాణకు దూరదృష్టి కూడా ఉంది. తెలంగాణ పత్తి చేల నుంచి లండన్, న్యూయార్క్, పారిస్, మిలాన్, టోక్యో, దుబాయ్ ఫ్యాషన్ షోల వరకు అనేక అంశాల్లో మేం కలిసి పనిచేస్తున్నాం. హైదరాబాద్ భారతదేశానికి మాత్రమే కాదు..ప్రపంచానికి కూడా సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతూ హాలీవుడ్ స్థాయికి చేరింది. టాలీవుడ్, బాలీవుడ్ ఇప్పటికే హైదరాబాద్‌ను తమ నిర్మాణ కేంద్రంగా ఉపయోగిస్తున్నాయి. సినిమా రంగం ద్వారా కూడా ఫ్యాషన్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. పెట్టుబడులతో వచ్చే వారికి మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, ఇతర ప్రోత్సాహకాలతోపాటు వేగంగా అనుమతులు మంజూరు చేస్తాం. ప్రపంచాన్ని మార్చగలిగే స్థాయిలో తెలంగాణలో వస్త్రోత్పత్తి పరిశ్రమ వాతావరణాన్ని నిర్మిద్దాం'అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

### నేతన్నకు అందించే సామాజిక న్యాయం : శ్రీధర్‌బాబు

ప్రభుత్వం దృష్టిలో వస్త్రోత్పత్తి అంటే అట్టడుగున ఉన్న నేతన్నకు అందించే సామాజిక న్యాయమని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 'స్వాతంత్ర్యం చరఖా, మగ్గం ద్వారా కూడా వస్తుందని మహాత్మాగాంధీ నిరూపించారు. అంతర్జాతీయ సరఫరా గొలుసులో నేతన్నలు కూలీగానే మిగిలిపోకుండా యజమానిగా ఎదగాలనే సంకల్పంతో నేత కార్మికులను ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నాం. ఆధునిక సాంకేతికతతో మేడిన్ తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేసేందుకు 'న్యూ స్వదేశీ విజన్'కు శ్రీకారం చుడుతున్నాం. డిజిటల్ డిజైన్లు, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం ద్వారా తెలంగాణ నేతన్నల నైపుణ్యాన్ని మిలాన్, న్యూయార్క్ వంటి అంతర్జాతీయ ఫ్యాషన్ వేదికలపైకి చేర్చాలని లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్తున్నాం'అని శ్రీధర్‌బాబు ప్రకటించారు.'తెలంగాణలో టెక్స్టైల్ రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు. వేలాది కుటుంబాల జీవనాధారం. మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం.

# రాజధాని బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఈ సవరణతో శాశ్వతంగా తెరపడనుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు ద్వారా ాూాజ=ణాూ పరిధిలోని ప్రాంతమంతా అమరావతిగా గుర్తించబడుతుంది. ఇవాళ ఉదయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగే కేంద్ర కేబినెట్ భేటీలో ఈ సవరణ బిల్లుకు అధికారికంగా ఆమోదం తెలపనున్నారు. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన వెంటనే, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారు. దీని ద్వారా ఏపీ రాజధాని అమరావతి హోదాపై ఉన్న న్యాయపరమైన, సాంకేతిక పరమైన చిక్కులు తొలగిపోయి.. కేంద్రం నుంచి అందే నిధులు, అభివృద్ధి కార్యక్రమాలకు మార్గం సుగమం కానుంది. ఏపీ రాజకీయాల్లో, రాష్ట్ర అభివృద్ధిలో ఈ బిల్లు అత్యంత కీలకం కానుంది. గత కొన్నేళ్లుగా అమరావతి రాజధాని విషయంలో కొనసాగుతున్న ఉత్కంఠకు ఈ పార్లమెంటు బిల్లుతో ఒక స్పష్టత రానుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేయడంతో ఏపీ ప్రజలు, అమరావతి రైతులు ఈ పరిణామంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఏకైక, శాశ్వత రాజధానిగా అమరావతిని ఖరారు చేస్తూ ఇటీవల రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసింది. 2014 విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రాజధాని ఉంటుందని చెప్పారు. అమరావతి అనే పేరును స్పష్టంగా పొందుపరచలేదు. గత ప్రభుత్వ హయాంలో తలెత్తిన 3 రాజధానుల గందరగోళం భవిష్యత్తులో పునరావృతం కాకుండా ఉండాలంటే, విభజన చట్టంలోనే అమరావతి పేరు ఉండాలని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం సెక్షన్ 5(2) కు సవరణ కోరుతూ తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఆమోదించింది. రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని కేంద్ర హోం శాఖకు పంపిచింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. సాధారణంగా ఇటువంటి అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి చాలా సమయం పడుతుంది. అయితేడ ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న సమన్వయం కారణంగా ఈ ప్రక్రియ వేగంగా జరిగింది. కేంద్ర కేబినెట్ ఈ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదం తెలిపిన తర్వాత, దీనిని ఒక సవరణ బిల్లు రూపంలో పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. మొదట లోక్‌సభ, తర్వాత రాజ్యసభ ఈ బిల్లును ఆమోదిస్తాయి.

పార్లమెంట్ ఆమోదించిన తర్వాత 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో అమరావతి పేరు అధికారికంగా చేరుతుంది. దీనివల్ల అమరావతికి చట్టబద్ధమైన హోదా లభిస్తుంది. ఈ చట్టపరమైన రక్షణ వల్ల భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా, పార్లమెంట్ చట్టాన్ని మార్చకుండా రాజధానిని మార్చడం సాధ్యం కాదు. ఇది అమరావతి ప్రాంత రైతులకు, అక్కడ పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు, ప్రజలకు భరోసా కల్పిస్తుందనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని విషయంలో గత కొన్నేళ్లుగా నెలకొన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. అమరావతిని రాష్ట్ర అధికారిక రాజధానిగా స్థిరపరుస్తూ, దానికి చట్టబద్ధత కల్పించే లక్ష్యంతో ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రేపు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. మొదట లోక్‌సభ, తర్వాత రాజ్యసభలో ఆమోదం అనంతరం ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీలు టచ్‌లో ఉన్నారు: కవిత

పెద్దలను కలిసి ఆశీర్వాదం తీసుకుంటానని కవిత తెలిపారు. మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా కోసం పోరాటం చేస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగాలు దక్కకుండా జీవోల పేరుతో ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 40 లక్షల కుటుంబాలలోని విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుండగా, ప్రభుత్వం మాత్రం వారికి న్యాయం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్, రెండు లక్షల ఉద్యోగాలు ఎప్పుడిస్తారో చెప్పాలని నిలదీశారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రేషన్ కార్డుల ఏరివేత కార్యక్రమం పెట్టుకుందని ఆరోపించారు. 15 లక్షల రేషన్ కార్డులు తీసివేయాలని చూస్తోందని మండిపడ్డారు.

# త్వరలో యుద్ధానికి తెర.. లేదు వినాశనమే!

వెంటనే దాడులు నిలిపేస్తా. కాల్పుల విరమణకు ఇరాన్ అంగీకరిస్తుందా లేదా అనే దానితో నిమిత్తం లేకుండా ఆ మేరకు నిర్ణయం తీసుకుంటా"అని చెప్పారు. హోర్ముజ్ జలసంధిని తెరిపించే బాధ్యతను అక్కడి నుంచి చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకే వదిలేస్తానని అధ్యక్షుడు చెప్పుకొచ్చారు. మరోవైపు గల్ఫ్‌లో అమెరికా సేనల మోహరింపు మాత్రం పెరుగుతూనే ఉంది. మరో 10 వేల మందికి పైగా సైనికులను తరలిస్తున్నట్టు తాజాగా వార్తలు వెలువడుతున్నాయి! యూఎస్ఎస్ జార్జి డబ్ల్యూ బుష్ విమాన వాహక నౌక కూడా మూడు డిస్ట్రాయర్ నౌకలు, 6,000 మంది సెయిలర్లతో గల్ఫ్ బాట పట్టినట్టు పెంటగాన్ వర్గాలు చెబుతున్నాయి. ఇదంతా ఇరాన్‌పై భూతల దాడుల నిమిత్తమేనన్న అనుమానాలకు ఊతమిచ్చేలా ట్రంప్ బుధవారం తన ట్రూత్ సోషల్ సైట్‌లో పోస్టులు చేశారు. "హోర్ముజ్‌ను తక్షణం తెరవాల్సిందే. లేదంటే బాంబులతో ఇరాన్‌ను సర్వనాశనం చేస్తాం. దాంతో ఆ దేశం రాతియుగాల కాలానికి వెళ్తుంది"అంటూ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు!

# స్వర్ణాంధ్ర కోసం 6 సూత్రాలతో ముందుకెళ్తున్నాం

తన జీవితంలో ఇలాంటి వ్యక్తిని, పార్టీని చూడలేదన్నారు. వైసీపీది మూడు ముక్కలాట.. మూడు రాజధానులు నినాదం అని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి కోసం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేస్తే కనీసం అసెంబ్లీకి కూడా రాలేదని ధ్వజమెత్తారు. వైసీపీ అని చెప్పుకునేందుకు ఆ పార్టీ నేతలు సిగ్గు పడాలన్నారు. అమరావతిని ఇంచు కూడా కదిలించలేరని.. ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. "రాజధాని మీద దుష్ప్రచారం చేశారు. ముంపు ప్రాంతం, స్మశానం అంటూ హేళన చేశారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా పింఛన్లు పెంచి ఇస్తున్నాం. రూ.2730 కోట్లు నెలకు ఖర్చు పెడుతున్నాం. ఇప్పటికే రూ.60 వేల కోట్లు పింఛను కింద అందించాం. స్టూడెంట్స్ స్కూల్‌కి వెళ్లేలోపు తల్లుల అకౌంట్‌లో డబ్బులు వేస్తాం. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరం వాటర్ ఉదయగిరికి కూడా వస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ూ4 ను తీసుకొచ్చాం. 25 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అదానీ సిద్ధంగా ఉన్నారు. నెల్లూరుకు పోర్టులు ఉన్నాయి..

# పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20,000 పరిహారం ఇవ్వాలి

## రాయికల్ పత్రిక సమావేశం లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4

ఈ సందర్బంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల ప్రధానంగా మొక్కజొన్న, మామిడి పంటలు చేతికి వచ్చే సమయంలో నేలపాలైంది చాలా దురదృష్టకరం. ప్రభుత్వపరంగా గత సంవత్సరం కానీ ఈ సంవత్సరం కానీ పంట నష్టపరిహారం కల్పించే విధమైనట్టి ఏ విధమైన ఆదేశాలు జారీ చేయబడ్డట్టు గమనించలేదు. పంటల బీమా పథకం అమలులో ఉంటే బాగుంటుండే. మనం భీమా కంపెనీ తో కూడా ఎటువంటి పరిహారం పొందలేకపోతున్నాం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా పథకం అమలు అనేది ఆనవాయితీగా పెట్టుకున్నది. ప్రభుత్వ విధానాల్లో కూడా పొందుపరచబడినది. కానీ మన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటల బీమా పథకం అమలు చేయబడుతుందని పేర్కొనలేదు. పంటల బీమా పథకం అమలు పరచలేదు. ప్రభుత్వపరంగా ఎలాంటి పరిహారం లేదు. రైతు భరోసా కు సంబంధించి కూడా పంట పెట్టుబడి ఏదైతే ఉందో సాగు సమయంలో రైతు కావాలని కోరుకుంటాడు. ఒక ఎకరం ఉన్న వారికి 6000 వరకు రైతు భరోసా ఇస్తున్నారు. ఎకరం పైబడిన రైతులు ఆందోళనలో ఉన్నారు. మొక్కజొన్నకు సంబంధించి పంట కొంత నష్టపోయినప్పటికీ కొంత చేతికొచ్చింది. ప్రభుత్వ మద్దతు ధర 2400 ఉంటే అమ్ముకుందామంటే 1800 ఇస్తున్నారు. మొక్కజొన్న పంటలో ఎంత ఆరబెడితే దళారులు అంత లాభం పొందుతారు. రాయికల్ మార్కెట్లో మొక్కజొన్న మొత్తం నిండిపోయింది. ఇంతవరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించబడలేదు. మొన్న మంత్రి ఇబ్రహీంపట్నం కేంద్రంలో ప్రారంభించినట్టు చూసాం. అది కూడా తూకం ఆరంభించలేదు. మల్లాపూర్ ప్రాంతం వాళ్లు కూడా రాయికల్ పట్టణానికి మొక్కజొన్న పంటను తీసుకొచ్చారు. రాయికల్, జగిత్యాల్ మొక్కజొన్న కేంద్రాలు ప్రధానమైనవి. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20,000 పరిహారం ఇవ్వాలి. రైతుల ఇంకో ఆందోళన మొదలైనది. రైతు బీమా పథకం అనేది ఇంతవరకు పట్టేదార పాస్బుక్ ఆధారంగా భూమి కలిగి ఉన్న రైతులకు అందరికీ వర్తింపజేసేది. అంటే దాదాపు రాష్ట్రంలో 60 లక్షల పైన దానికి రైతాంగానికి రైతు బీమా కవరేజ్ లభిస్తుంది. తెలంగాణ సమావేశాల్లో ముఖ్యమంత్రి ఇందిరమ్మ కుటుంబ సమగ్ర బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించారు. ఇట్టి పథకం లో కుటుంబ పెద్ద చనిపోతే ఐదు లక్షలు ఇస్తారు. ఇది చాలా మంచి పథకం. కోటి పది లక్షల మంది తెల్ల రేషన్ కార్డు దారులు దీని ద్వారా అర్హత పొందుతారు అని చెప్పినారు. కానీ రైతు బీమా ద్వారా 60 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతారు కానీ రైతు బీమా ద్వారా భూమి ఉన్న ప్రతి రైతు లబ్ధి పొందుతాడు. సమగ్ర కుటుంబ ద్వారా కుటుంబ పెద్ద మాత్రమే వర్తిస్తుంది. రైతు బీమా కొనసాగిస్తూ రైతు బీమా అర్హతలు లేని వారికి ఈ ఇందిరమ్మ సమగ్ర కుటుంబ బీమా పథకాన్ని అమలు చేయాలి. పూర్తి స్థాయిలో పంట చేతికి రావాలంటే ఏప్రిల్ 15 వరకు నీళ్లు ఇవ్వాలి. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 వరకు ఎస్సారెస్పీ నీళ్లు అందించారు. రైతు భరోసా అనేది ఎకరం కాకుండా కమతం ఆంక్షలు లేకుండా గతంలో ఏ విధంగా మీరు ఖరీఫ్లో కనిపించిందో రైతు ఎంత కమతం కలిగి ఉన్న గాని ఎకరానికి 6000 రూపాయలు రైతు భరోసా కల్పింపచేయాలి.

# ఈ రక్త దాతలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4రక్తదానం చేయడం కేవలం ఒక సహాయం కాదు.. అది ఒక ప్రాణాన్ని నిలబెట్టడం. మనుషుల జీవితాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఒక రక్తపు చుక్క ఎంతో విలువైనదైపోతుంది. అటువంటి అపూర్వమైన సేవకు తమ జీవితాన్ని అంకితమిచ్చిన ఇద్దరు మిత్రులు.. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేటకు చెందిన సామాజిక కార్యకర్తలు, మాజీ సర్పంచ్ జనా గోపి, వార్డ్ మెంబర్ కొమురవెల్లి శరత్ మిత్రులు. ఎవరు ఆపదలలో ఉన్న మేమున్నామని ముందుకు వచ్చి ఇప్పటి వరకు ఎన్నోసార్లు సార్లు ఇద్దరూ రక్తదానం చేశారు. ఎవరికైనా ఎమర్జెన్సీ రక్తం అవసరమయితే వారు కాల్ చేస్తే చాలు.. వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి రక్తం అందించడమే వీరి రోజువారీ చర్య అయ్యింది. అనేకసార్లు అర్ధరాత్రి అయినా, వేరే పట్టణంలో ఉన్నా.. సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వెళుంటారు. రక్తదానం ఈ ఇద్దరి జీవితంలో ఒక భాగంగా మారిపోయింది. అదే విదంగా శనివారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురి మండలశీ దొంతపూర్ గ్రామానికి చెందిన శ్రీమన్నారాయణ కు కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ నిమిత్తం ఏ నెగిటివ్ అవసరం అని వారి మేనకోడలు వసంత ద్వారా తెలుసుకొని కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కి వెళ్లి రక్త దానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా




రక్త దానం చేసిన జనా గోపి ని, కొమురవెల్లి శరత్ ను శ్రీమన్నారాయణ కుటుంబ సభ్యులు, వసంత కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు సిరిపురం సత్తయ్య, తిరుమల శంకర్, కిష్టంపేట గ్రామ ప్రజలు, తదితరులు అభినందించారు.

# వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఆర్ఎంపీ వైద్యునికి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో గల బస్టాండ్ వద్ద ఆగ్రో ఫెర్టిలైజర్ ముందర సుమారు నాలుగు ఐదు గంటల సమయంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా కాశిరెడ్డి నారాయణరెడ్డి అను వ్యక్తి అక్కడే స్పృహ కోల్పోయారు. అటువైపు వెళుతున్న ఆర్ఎంపీ వైద్య నిపుణుడు పిప్పోజి మహేందర్ బాబు గమనించి సిపిఆర్ చేసి స్పృహలోకి తేవడం జరిగింది. వెంటనే మెరుగైన వైద్యం కోసం రాయికల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్ అనిల్ అక్కడ సమయానికి సిపిఆర్ చేయడం వల్లనే అతను బ్రతికాడు అని ఆర్.ఎం.పి మహేందర్ బాబును అభినందించారు. విషయం తెలుసుకున్న రాయికల్ మండల ఆర్ఎంపి, పి.ఎం.పి అధ్యక్షులు చెలిమెల మల్లేశం మహేందర్ బాబు ని అభినందించి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రొట్టె శ్రీధర్, క్యాషియర్ మహమ్మద్ సమీర్, గౌరవ అధ్యక్షులు ఖడ్గం శ్రీను, కార్యవర్గ సభ్యులు బైరి సుకేష్, భోగరావు, పాల్గొన్నారు.



# వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





దేవరకొండ ఏప్రిల్ 04 వార్త మిర్రర్:వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్. గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో మెగా చలివేంద్రం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీమతి విజయ కుమారి మాజీ మున్సిపల్ చైర్మన్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ ప్రారంభించారు గత 20 సంవత్సరాల నుండి వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మేఘ చలివేంద్రాన్ని బస్టాండ్ లో బాటసారులకు దప్పికన్ను తీర్చే కార్యక్రమాన్ని తీసుకొని ప్రతిరోజు 50 నుంచి 60 మినరల్ క్యాన్సు వాటర్ తెప్పించి బస్టాండ్ లో బస్సు ఎక్కే వాళ్లకు మరియు బాటసారిలకు దప్పిక తీర్చడం వాసవి క్లబ్ మరియు వాసవి వనిత క్లబ్ సభ్యులకె సాధ్యం అని అభినందించారు అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా మేఘ చలివేంద్రాన్ని నడిపియాలని వారు కొనియాడారు కుంచకూరి అశోక్ జన్మదిన సందర్భంగా మేఘ చలివేంద్రం వద్ద బట్టర్ మిల్క్ మరియు పులిహోర పంపిణీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పానుగంటి మల్లయ్య వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు కిరాణం అసోసియేషన్ అధ్యక్షులు నీలా బుచ్చయ్య ఐపిసిలు బెలిజ మాధవి గోవిందు కొండయ్య వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఉపకోశాధికారులు ఆలంపల్లి పద్మ నీల సంజీవ్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు అతుకూరి అంజనేయులు వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు పందిరి జ్యోతి కార్యదర్శి బెల్లిదే రవీందర్ కోశాధికారులు ఆలంపల్లి శిరీష పందిరి వెంకన్న ఉప్పల శ్రీనివాసులు కుంచకురి అశోక్ సంధ్యారాణి ఇడుకుల పుల్లయ్య మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు మరియు వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ సభ్యులు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండలో ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ






దేవరకొండ ఏప్రిల్ 04 వార్త మిర్రర్:

ప్రపంచానికి శాంతి, ప్రేమ, కరుణ సందేశాన్ని అందించిన మహోన్నతుడు ఏసు క్రీస్తు అని దేవరకొండ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి పున్న శైలజా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలోని సెయింట్ మేరీ స్కూల్ నుండి నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" ర్యాలీని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"ఏసు క్రీస్తు చూపిన ప్రేమ, శాంతి మార్గం ప్రతి మనిషి జీవితానికి ఆదర్శం. మనం పరస్పరం ప్రేమ, కరుణ, సహనం వంటి విలువలను ఆచరిస్తే సమాజంలో నిజమైన శాంతి నెలకొంటుంది" అని పేర్కొన్నారు.అనంతరం ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ఉత్సాహభరితంగా కొనసాగింది. దైవజనులు, పాస్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఏసు భక్తి గీతాలు, కీర్తనలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ఈ కార్యక్రమంలో ర్యాలీ కన్వీనర్ ఐడి సల్మాన్ రాజు, కోనేరు ప్రభు ప్రసాద్ మరియు ఇతర ప్రముఖులు, విశ్వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో సత్తా చాటిన కృష్ణవేణి విద్యార్థులు.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4

జగిత్యాల ధరూర్ క్యాంపులో నిర్వహించిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో రాయికల్ పట్టణం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని 12 సలు పాయింట్ ఫైట్ విభాగంలో కే కైవల్య గోల్డ్ మెడల్, బి రిత్విక్ సిల్వర్ మెడల్, ఆద్య సిల్వర్ మెడల్, శ్రీకృతి బ్రాంజ్ మెడల్ సాధించారు. 15 సశీ.ల విభాగంలో పీ కృష్ణ గోల్డ్ మెడల్, జీ మనోజ్ సిల్వర్ మెడల్, ఆర్ అక్షయ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ విద్యార్థులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కావేరి పిల్లల హాస్పిటల్ డాక్టర్ మోర సుమన్ కుమార్, రోటరీ క్లబ్ మెశీబర్ మంచాల కృష్ణ, మెడల్స్ అందజేశారు. ఈ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జె తిరుపతి రావు, ప్రిన్సిపల్ జె వేణుగోపాల్ రావు, కరాటే మాస్టర్ సంతోష్, ఉపాధ్యాయులు అభినందించారు.




## ధర్మ జాగరణ సమితి ఆదిజాంబవ నూతన కార్యవర్గం నియామకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో శని వారం రోజు ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో ధర్మ జాగరణ ఆదిజాంబవ ప్రాంత పరియోజన ప్రముఖ్ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి పాల్గొన్నారు. వారు రాయికల్ మండల కమిటీని నియమించారు. రాయికల్ మండల ఆదిజాంబవ ప్రముఖ్ గా జాగర్ల గంగాధర్ ని నియమించారు. అలాగే పట్టణ ఆదిజాంబవ ప్రముఖ్ గా మారంపెల్లి సాయిలు ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరియోజన ప్రముఖ్ కాయితి గంగాధర్, మండల ప్రముఖ్ సురేందర్, సిద్ధం మహేష్ తదితరులు పాల్గొన్నారు.





## డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం....

మాదాపూర్ వార్త మిర్రర్ : ?మాదాపూర్ డివిజన్ పరిధిలోని గుట్టల బేగంపేటలో శనివారం వాటర్ వర్క్స్ అధికారులు, స్థానికులతో సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలు, కాలనీల్లో పర్యటించి డ్రైనేజీ సమస్యలు ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, ఉన్న ఇబ్బందులను తెలుసుకుని వాటిని శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వర్షాకాలం దృష్ట్యా మురుగునీరు నిలిచిపోకుండా కాల్వల పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనుల నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని కోరారు. అధికారుల సమన్వయంతో బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జీఎం హరి శంకర్, డీజీఎం నరేందర్, నాయుడు, షాలీం, సూపర్వైజర్లు, బస్తీ వాసులు హరి, ఈశ్వర్, రాజు ముదిరాజ్, శ్రీను, యాదయ్య, కృష్ణ, అశోక్, నాగేష్, లక్ష్మణ్, సూర్య కిరణ్,తదితరులు పాల్గొన్నారు.




## అల్లీపూర్ లో మొక్కజొన్న పంట క్షేత్రం ప్రదర్శన

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో రైతు పల్లె రాములు సాగు చేసిన మొక్కజొన్న పంట ప్రదర్శన క్షేత్రాన్ని యాగంటి కంపెనీ వారి భారతి 36 హైబ్రిడ్ మొక్కజొన్న రకాన్ని కంపెనీ అధికార ప్రతినిధులు మధు సుధన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతి 36 మొక్కజొన్న విత్తనం ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా ఉండి చీడ, పీడలకు తట్టుకునే అవకాశం ఉంటుందని, అధిక దిగుబడులు వచ్చి రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వినాయక సీడ్స్ పెస్టిసైడ్స్ యజమాని ఎంబారి రాజిరెడ్డి, సాయి కృష్ణ, కంపెనీ ప్రతినిధులు కేశవ రెడ్డి, సాయిలు, రాజు కుమార్ అల్లీపూర్, సింగారావుపేట, అయోధ్య, కురమపల్లె గ్రామాల రైతులు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4



తేదీ 3-4-2026 రోజున ఫిర్యాదురాలు అయిన సిరికొండ గంగు భర్త/రాజం జగిత్యాల రూరల్ మండలం లోని లింగంపేట గ్రామం తన కొడుకు మృతుడు సిరికొండ చంద్రశేఖర్ వ /రాజం, 25 సంవత్సరాల, కులం కుమ్మరి, జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామం లోని రాముల వారి జాతరకు తన కొడుకు అయినా సిరికొండ చంద్రశేఖర్ తో వెళ్లగా అక్కడ నుంచి తిరిగి లింగంపేటకు చేరుకోగా ఆమె కొడుకు చంద్రశేఖర్ రాములవారి జాతరకు వెళ్లి వస్తానని చెప్పి మళ్ళీ వెళ్ళి అదే రోజు అందాదా రాత్రి 11 గంటలకు తిరిగి వస్తూ అయోధ్య వచ్చేసరికి బైకు పెట్రోలు అయిపోగా అక్కడే తన కొడుకు చంద్రశేఖర్ యొక్క స్నేహితుడు అయిన అయోధ్యకు చెందిన చరణ్ అను వ్యక్తి ఇంటివద్ద తన బండి పెట్టి చరణ్ యొక్క టి.ఎస్ 01 ఈఎఫ్ 5400 బుల్లెట్ బండి తీసుకొని లింగంపేటకు వస్తుండగా సింగారావుపేట శివారు ప్రాంతం చేరుకునే సరికి బండిని అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మూల మూలమలుపు వద్ద ఉన్న చెట్టును ఢీకొట్టగా తలకు, ఇతర భాగాలకు బలమైన గాయాలు తగిలి అక్కడి కక్కడే చనిపోయాడు అని, తన కొడుకు చంద్రశేఖర్ (25)మృతిపట్ల సిరికొండ గంగు ఇచ్చిన ఫిర్యాదు పై ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్సై సుధీర్ రావు తెలిపినారు.



## గణేష్ టెంపుల్ ముందు ఏర్పాటు చేసిన మజ్జిగ, చలి వేంద్రాన్ని ప్రారంభించిన వనస్థలిపురం చైర్మన్ అశోక్ గౌడ్

ఎల్బీనగర్, 4 ఏప్రిల్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని గణేష్ టెంపుల్ ముందు మజ్జిగ, చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మజ్జిగ, చలి వేంద్రాన్ని గణేష్ టెంపుల్ కమిటీ చైర్మన్ బి.అశోక్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులతో పాటు గణేష్ టెంపుల్ కు వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో మజ్జిగ,చలి వేంద్రాన్ని ఏర్పాటు ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బం బం బాబా భక్తుడు బద్దం వినోద్ రెడ్డి, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు మెట్ట రామ్మోహన్, ఓంకార్ గురుస్వామి, మారం శ్రీనివాస్ రెడ్డి, జెట్టి సైదులు, సతీష్, నరసింహ, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో 9 లక్షల విలువచేసే డ్రగ్స్ పట్టివేత కలకలం

### - రాజస్థాన్ కు చెందిన డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన వనస్థలిపురం పోలీసులు

ఎల్బీనగర్ 4 ఏప్రిల్ డ్రగ్సు సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు శుక్రవారం సాయంత్రం ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. స్థానికంగా డ్రగ్స్ సరఫరా కలకలం రేపిన సంఘటన వనస్థలిపురంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి రాజస్థాన్ జలో ర్ జిల్లాకు చెందిన అనుప్ రామ్ (24 ) తెలంగాణ రాష్ట్రంలోని నారాయణపేట జిల్లా మద్దూర్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. రాజస్థాన్ కు చెందిన రఘు నాత్ రాం అనే వ్యక్తి నిందితుడికి డ్రగ్స్ ఇచ్చి వనస్థలిపురంలో ఉన్న అబ్దుల్ రహీం కు అందజేయాలని చెప్పాడు. రవాణా చేసినందుకు అనుప్ రామ్ కు 10 వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా ఒప్పందం చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం ఆటోనగర్లోని హరిన వనస్థలి వద్ద డ్రగ్స్ ను డెలివరీ చేసేందుకు వేచి చూస్తున్నాడు. పక్క సమాచారం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు అనుప్ రాముని అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద నుండి వనస్థలిపురం పోలీసులు 70 గ్రాముల ఎండి డ్రగ్స్, మరో 98 గ్రాముల ఇతర డ్రగ్సు, మొబైల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు దొరికిన మాదక ద్రవ్యాల విలువ సుమారుగా 8 నుండి 10 లక్షల వరకు విలువ ఉంటుందని అంచనా వేస్తున్నట్లు తెలుస్తుంది. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. పరారీలో ఉన్న రఘునాథ్ రామ్, అబ్దుల్ రహీం ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బాధితులకు పెద్ద ఊరట -- ఇంటి వద్దే ఫిర్యాదు

### - డిఎస్పీ ఎస్. వెంకట్ రెడ్డి




కల్వకుర్తి, ఏప్రిల్ 4 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ప్రజలు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన "సిటిజన్ సెంట్రిక్ అప్రోచ్" విధానాన్ని వినియోగించుకోవాలని డిఎస్పీ ఎస్.వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ విధానం ద్వారా బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమకు అనుకూలమైన ప్రదేశంలో లేదా తమ నివాసంలోనే ఫిర్యాదు నమోదు చేయించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. బాధితులు కోరిన పక్షంలో, పోలీసు అధికారులు వారి వద్దకు వెళ్లి ఫిర్యాదును స్వీకరించి, కేసు నమోదు చేసి, ఉచితంగా ఎఫ్ఐఆర్ కాపీ అందజేస్తారని అన్నారు. లైంగిక దాడులు, హత్యలు, దాడి కేసులు, చిన్నపిల్లలు మరియు మహిళలపై జరిగే నేరాలు, అట్రాసిటీ కేసులు వంటి విషయాల్లో పోలీస్ స్టేషన్‌కు రాలేని మహిళలు, వికలాంగులు, చిన్నపిల్లలు లేదా ఇతర బాధితులు 100 నంబర్‌కు కాల్ చేస్తే, పోలీసులు వారి ఇంటికే వెళ్లి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేస్తారని తెలిపారు. జనవరి నెల నుండి ఇప్పటివరకు కల్వకుర్తి డివిజన్ పరిధిలో 5 కేసులు బాధితుల ఇంటి వద్దకే వెళ్లి నమోదు చేయబడినట్లు వెల్లడించారు. ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## ఘనంగా నారాయణపురం గ్రామపంచాయతీ కారోబార్ పున్నం యాదగిరి జన్మదిన వేడుకలు

ఎల్బీనగర్ 4 ఏప్రిల్ నారాయణపురం గ్రామపంచాయతీ కరోబార్ పున్నమ్ యాదగిరి ఁ పోలోజు వెంకటాచారి ల జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వనస్థలిపురం పిస్తా హౌస్ హోటల్లో పున్నం యాదగిరి, వెంకటాచారి లా మిత్రుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా తెలిపారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఘనంగా సత్కరించారు. యాదగిరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో బద్దుల మల్లేష్ యాదవ్, వందనము నగేష్, సుర్కంటి రాజు రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఉబ్బు యాదగిరి, మహేష్, ఊదరి శంకర్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీరు ఏ కార్యకర్తను కూడా శివారులో ధరూరు దాటినివ్వలేదు

### జిల్లా కేంద్రంలో మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య ప్రెస్ మీట్

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య విమర్శలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 4

కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎవరిని మీరు ఊరి పొలి మేర దాటనివ్వలేదు...రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా అవ్వకముందు కాంగ్రెస్ పార్టీ కొన ఊపిరితో వెంటిలేటర్ పై ఉంది.. దాన్ని రేవంత్ రెడ్డి ప్రాణాలతో బ్రతికించాడు.. నాలుగు దశాబ్దాలుగా నేను మీ వెంటే ఉన్నా. పార్టీ ఎన్నడు మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేదు..గౌరవంగానే చూసింది..మీరు ఏ కార్యకర్తను కూడా శివారులో ధరూరు దాటినివ్వలేదు..గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన మీరు ఈరోజు కాలేశ్వరం లేకపోతే తెలంగాణనే లేదు అనే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమా..? కేవలం నెల రోజులలోనే బి ఆర్ ఎస్ పార్టీపై మీకెందుకు ఇంత ప్రేమ వచ్చింది..!రేవంత్ ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలి.. సంక్షేమ పథకాలు అమలు చేసినందుకా..? మీకు ఎమ్మెల్సీ రెన్యువల్ చేసి మంత్రి పదవి ఇచ్చి ఉంటే మీరు పార్టీకి రాజీనామా చేసేవారు కాదు కదా..? మీరే ప్రశ్నించారు మంత్రి పదవి నాకు ఎందుకు ఇవ్వలేదని.. మీ అనుచరులు డిసిసి అధ్యక్షుడు 20 లక్షలకు కౌన్సిలర్ టికెట్ అమ్ముకున్నాడని విమర్శిస్తే మీరు ఎందుకు వారించలేదు..? నాలుగు దశాబ్దాలుగా నా నిబద్ధత మీకు తెలియదా..?ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీతో మీరు కలిసి పని చేయాలని కోరుతున్నాం..ఈ సమావేశంలో మున్సిపల్ చేర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, పిసిసి కార్యదర్శి గిరి నాగభూషణం, ఏ.ఎం.సి మార్కెట్ చేర్మన్ నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగరాయ గాన సభలో కేసరి శ్రీనివాసచారికి ఘన సత్కారం.

కాప్రా ,వార్త మిర్రర్, ఏప్రిల్ 05 : శ్రీ స్వరాంజలి మ్యూజికల్ ఈవెంట్, శ్రీకృష్ణ మెలోడియస్ మ్యూజికల్ ఈవెంట్ సంయుక్తంగా త్యాగరాయగానసభలో నిర్వహించిన కార్యక్రమంలో గాయకుడు కేసరి శ్రీనివాస్ చారిని ఘనంగా సత్కరించారు. అటు కుల వృత్తిని కొనసాగిస్తూనే గాయకుడిగా రాణిస్తున్నారని కళా ఆరాధకులు మల్లెమాల వెంకటరమణ, సీతారాంరెడ్డి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ లు కొనియాడారు. ఎలాంటి పాటైనా పలు భాషల్లో అవలీలగా పాడగలడని వారు అన్నారు. గాయకుడు శ్రీనివాస చారి పుట్టినరోజును పురస్కరించుకొని వేదికపై కేక్ కట్ చేయించి, శాలువాతో ఘనంగా సత్కరించారు.



# ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే



భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీఎస్‌జా% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, %జీఎస్‌జా% స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్ఠంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసు కోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీఎస్‌జా% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు. భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ రాంచీలోని అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ చాలా కాలం తర్వాత భారతదేశంలో వన్డే మ్యాచ్ ఆడనున్నారు. ధోని అడ్డాలో రోహిత్, కోహ్లీ విధ్వంసం మామూలుగా లేదుగా.. అసలు మ్యాటర్ తెలిస్తే షాకే మహేంద్ర సింగ్ ధోని స్వస్థలం రాంచీలో మరోసారి క్రికెట్ ఉత్సాహం కనిపించనుంది. దాదాపు మూడు సంవత్సరాల తర్వాత, నవంబర్ 30 న %జీఎస్‌జా% అంతర్జాతీయ స్టేడియంలో భారత్ %-% దక్షిణాఫ్రికా వన్డే మ్యాచ్ జరగనుంది. ఉత్సాహం ఎంతగా ఉందంటే, చలికాలపు రాత్రి కూడా, వేలాది మంది క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే స్టేడియం వెలుపల వరుసలో క్యూ కట్టారు. జాకెట్లు , మఫ్లర్లు, టోపీలు, దుప్పట్లు ధరించి ఉదయం 9 గంటలకు కౌంటర్లు తెరిచిన వెంటనే తమ అభిమాన భారత స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను ప్రత్యక్ష ప్రసారంలో చూసే అవకాశం లభిస్తుందని ఆశించి టిక్కెట్లు కొనుగోలు చేశారు.రాత్రి 12 గంటల నుంచే టిక్కెట్ల కోసం క్యూ.. స్టేడియంలో జరిగే ఈ అంతర్జాతీయ మ్యాచ్ కోసం, స్టేడియం వెలుపల ఉన్న 6 టికెట్ కౌంటర్ల నుంచి ఈరోజు, అంటే నవంబర్ 25న ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఆఫ్‌లైన్ టిక్కెట్లను విక్రయించారు. అయితే, క్రికెట్ పట్ల ఉన్న క్రేజ్ ఎంతగా ఉందంటే, అభిమానులు అర్ధరాత్రి 12:00 గంటల నుంచే స్టేడియం వెలుపల ఉన్న టికెట్ కౌంటర్ లైన్‌ను ముందు క్యూ నిలిచారు. ఈ మ్యాచ్ టిక్కెట్ ధరలు రూ .1200 నుంచి రూ .12,000 వరకు ఉన్నాయి. వివిధ విభాగాల దిగువ, ఎగువ శ్రేణికి వేర్వేరు ధరలు నిర్ణయించారు. ఇంకా, ఆతిథ్యాన్ని బట్టి టికెట్ ధరలు మారుతూ ఉంటాయి. ఆఫ్‌లైన్ టికెటింగ్ కోసం ఆరు కౌంటర్లు ఏర్పాటు చేశారు. రెండు కౌంటర్లలో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి రసీదులు చూపించిన తర్వాత ఆఫ్‌లైన్ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఒక కౌంటర్ మహిళలకు రిజర్వు చేశారు. ప్రతి వ్యక్తికి గరిష్ఠంగా రెండు టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఆధార్ కార్డును తప్పనిసరిగా సమర్పించాలి. ఇంకా, టిక్‌టాక్ బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించడానికి, అభిమానులు టికెట్ కౌంటర్లలో టిక్కెట్లను క్రమబద్ధంగా అందుకునేలా చూసుకోవడానికి పెద్ద సంఖ్యలో భద్రతా దళాలను మోహరించారు. ఇవి కూడా చదవండిఏకంగా 89 మంది ప్లేయర్లకు ఇచ్చిపడేసిన వైభవ్ సూర్యవంశీ.. అదేంటంటే.? మొదటి బ్యాచ్‌లో ఐదుగురు ఆటగాళ్ళు రాంచీకి.. ఈరోజు ఐదుగురు భారత ఆటగాళ్ళు రాంచీకి చేరుకుంటారు. ఇందులో రుతురాజ్ గైక్వాడ్, హర్షిత్ రాణా, తిలక్ వర్మ, ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్ ఉన్నారు. భారత జట్టులోని మిగిలిన సభ్యులు, దక్షిణాఫ్రికా జట్టు నవంబర్ 27న గౌహతి నుంచి రాంచీకి చేరుకుంటారు. ఆటగాళ్ళు రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయం నుంచి బయలుదేరి నేరుగా రాడిసన్ బ్లూ హోటల్‌కు వెళతారు. అక్కడ వారు నవంబర్ 28, 29 తేదీలలో %జీఎస్‌జా% అంతర్జాతీయ స్టేడియంలో బస చేసి ప్రాక్టీస్ చేస్తారు.

# టీమిండియా బ్యాటింగ్ సంక్షోభం..టెస్ట్ జట్టుకు సంజీవనిలా మారబోతున్న నలుగురు యంగ్ ప్లేయర్స్

భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. భారత టెస్ట్ క్రికెట్ జట్టు బ్యాటింగ్ ప్రదర్శన ప్రస్తుతం తీవ్ర విమర్శల పాలవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో 3-0 తేడాతో ఓడిపోవడం, సౌతాఫ్రికా పై కేవలం 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా ఛేదించలేక ఇబ్బంది పడటం వంటి సంఘటనలు జట్టు పరిస్థితిని తెలియజేస్తున్నాయి. ఇలాంటి సమయంలో అసలు టీమిండియా బ్యాటింగ్‌కు కొత్త ఎనర్జీ ఎవరు ఇవ్వగలరు అనే ప్రశ్న తలెత్తుతోంది. దేశవాళీ క్రికెట్‌పై దృష్టి సారిస్తే అనేకమంది యువ ఆటగాళ్లు నిలకడగా భారీ పరుగులు చేస్తూ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఈ ఆటగాళ్లు కేవలం స్పిన్నర్లను మాత్రమే కాదు, వేగవంతమైన పేస్




బౌలింగ్‌ను కూడా తమ అద్భుతమైన టెక్నిక్, సహనంతో ఎదుర్కోగలరు. ఈ యువకులకు అవకాశం ఇస్తే, టీమిండియా బ్యాటింగ్ లైనప్‌కు కొత్త బలం చేకూరుతుంది. టెస్ట్ జట్టులో మార్పు తీసుకురాగల నలుగురు ముఖ్యమైన ఆటగాళ్లు ఎవరో తెలుసుకుందాం 1. రవిచంద్రన్ స్మరణ్ కేవలం 22 సంవత్సరాల వయసులోనే రవిచంద్రన్ స్మరణ్ దేశవాళీ క్రికెట్‌లో పెద్ద పేరు సంపాదించుకున్నాడు. 2024 లో తన ప్రయాణాన్ని మొదలుపెట్టిన ఈ ఆటగాడు కేవలం 19 ఇన్నింగ్స్‌లలో 1179 పరుగులు చేశాడు. అతని బ్యాటింగ్ సగటు 78 కంటే ఎక్కువ ఉంది. అంటే అతను క్రీజ్‌లో ఎక్కువ సేపు నిలబడి ఆడగలడని అర్థం.

ఇప్పటివరకు నాలుగు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు నమోదు చేసుకున్నాడు. నాల్గవ స్థానంలో అతని బలమైన బ్యాటింగ్ టీమిండియా మిడిల్